క్లుప్తంగా

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సుభాన్, ఉపాధ్యాయులు

పగిడ్యాల:ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులు కె. సత్యనారాయణ, షంషూర్‌ఖాన్ కోరారు. సోమవారం స్థానిక ఎంఈఓ కార్యాల యంలో నూతన సంవత్సరం కేక్ కట్ చేసి ఎం ఈఓ సుభాన్ చేతుల మీదుగా డైరీ, క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పీఎఫ్, ఏపీజీఎల్ఐసీ రుణాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. అలాగే పెం డింగ్‌లో ఉన్నా డీఏలను విడుదల చేయడంతో పాటు కోర్టు తీర్పుకు అనుగుణంగా పదోన్నతు లు, బదిలీలు చేపట్టాలని కోరా రు. అలాగే పీఆ ర్‌టీయూ రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమేశ్వరయ్య, కేపీ మల్లయ్య ఎంఈఓ చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్‌ను విడుదల చేయించారు. యూటీ ఎఫ్ నాయకులు చంద్రశేఖర్‌బాబు, శేషన్న, పాం డురంగ, మల్లికార్జున, వాసు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు



పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించి సూచనలు చేస్తున్న చైర్మన్, ఈఓ

మహానంది: మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా పాలమహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించా రు. ఈఓ మాట్లాడుతూ శాశ్వత ప్రాతిపదికన భక్తుల వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా సుమారు ఆరు ఎకరాల దేవస్థానం భూమిని అభి వృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఈఓ ఎర్రమల మధు, సూపరింటెండెంట్ ఓంకారం వెంకటేశ్వ రుడు,సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

పగిడ్యాల: ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేసేందుకు నియమింపబడిన గ్రామ వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలని ఎంపీడీఓ వెంక టరమణ సూచించారు.సోమవారం స్థానిక గ్రామ సచివాలయం-2లో సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు విధులు సరిగా నిర్వర్తిం చడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, పద్ధతి మార్చుకుని సక్రమంగా పనిచేయాలని ఆదేశిం చారు. గ్రా మసభలకు వలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈఓఆర్డీ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

మహానంది: బుక్కాపురం గ్రామంలో మంగళ వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఉపాధ్యక్షు రాలు కుంచపు లక్ష్మీనరసమ్మ, సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొంటారని, ఉదయం నూతనం గా పింఛన్లు అందుకున్న వారితో సమావేశం, వైఎస్సార్ విగ్రహావిష్కరణ, అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం ఉంటుందని చెప్పారు.

తాటిపాడులో..

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడు గ్రామంలో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ మంగళ వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహిస్తారని ఎంపీడీఓ మంజులవాణి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బం ది, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు: ఐసీడీఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ,ఆయా పోస్టులను భర్తీ చేసేందుకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ లీలా వతి తెలిపారు. సోమవారం ఆమె మాట్లా డుతూ మండలంలోని నల్లకాల్వ గ్రామంలో అం గన్‌వాడీ కార్యకర్త పోస్టును ఎస్సీకు కేటాయించి నట్లు చెప్పారు.సిద్దాపురం -2, నాగలూటి, ఆత్మకూరు- 13, ఆత్మకూరు-17, ఆత్మకూరు -32,సెంటర్లలో ఒక్కొక్క ఆయా పోస్ట్ ఖాళీగా ఉందని,సిద్దాపురం -2 లో ఎస్సీ, నాగలూటి ఎస్టీ, ఆత్మకూరు -13 జనరల్, ఆత్మకూరు 17 బీసీ -డి, ఆత్మకూరు 32 ఎస్సీ కి కేటాయిం చామని చెప్పారు. వెలుగోడు పట్టణంలోని 16వ కేంద్రంలో ఒక ఆయా పోస్ట్ ఖాళీగా ఉందని జన రల్‌కు కేటాయించినట్లు తెలిపారు.అలాగే శ్రీశై లంలోని 3వ కేంద్రంలో ఒక ఆయా పోస్ట్ జనర ల్‌కు, కొత్తపల్లి మండలంలోని వీరాపురంలో ఆయా పోస్టు ఈడబ్ల్యూఎస్‌కు కేటాయించినట్లు వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తకు 10వ తర గతి, ఆయా పోస్ట్‌కు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండా లన్నారు. 21- 30 సంవత్సరాలలోపు వయస్సు, పెళ్లి అయి అదే గ్రామంలో నివసిస్తుండాల న్నారు. ఈ నెల 10వ తేదీ లోపు ఐసీడీఎస్ ఆత్మకూరు కార్యాలయంలో దరఖాస్తులు అంద జేయాలని కోరారు.

అవ్వాతాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం



కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



బండిఆత్మకూరు సమావేశానికి హాజరైన లబ్ధిదారులు

వెలుగోడు: అవ్వాతాతల ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొ న్నారు. మండలానికి కొత్తగా 174 పింఛన్లు మంజూరు కాగా, సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎమ్మెల్యే పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా వృ ద్ధాప్య, వితంతు, దివ్యాంగ తదితర పింఛనుదారులం దరికీ వలంటీర్ల ద్వారా నేరుగా వారి ఇంటి వద్దకే పిం ఛను సొమ్ము పంపిణీ చేసేలా సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. కేవలం అర్హత ఆధారంగా పిం ఛన్లు పంపిణీ చేయడం రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయానికి తెరతీశారన్నారు. ఇప్పటి దాకా.. ప్రతి నెలా రూ.2,500 అందుకుంటున్నారని ఈనెల నుంచి రూ.2,750 చొప్పున అందుకుంటారని చెప్పారు. ప్రతి నెలా మొదటి రోజే లబ్ధిదా రుల గడపకొచ్చి పింఛన్ అందిస్తున్నామని చెప్పా రు. గతంలో పరిస్థితి ఎలా ఉండేదో బాధితులైన లబ్ధిదారులకు బాగా తెలుసు నన్నారు. ఎవరైనా అర్హులై ఉండి పథకాలు అందకపోతే స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో ధ్రువ పత్రాలతో సంప్రదిస్తే విచారించి వెంటనే వర్తించేలా చూస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పం చ్ వేల్పుల జయపాల్, నాయకులు దేశం తిరుపంరెడ్డి, నందిరెడ్డిగారి వెంకటేశ్వరమ్మ, పట్టణ అధ్యక్షుడు ఇలి యాస్‌ఖాన్, షంషీర్ అలీ, ముంతల విజయభాస్క ర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ బన్నూరు జనాభారెడ్డి, వెంకటరమణ, సుధాకర్‌రెడ్డి, అమీర్ అలీఖాన్, తెలుగు రమణ, కే.రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు శంకర్‌నాయక్, నసి రుద్దీన్, ఎంపీడీవో షేక్ అమానుల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: పింఛన్ రూ. 2,750కి పెంచడం తో అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుం దని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో నూతన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి , సర్పంచ్ సంధ్య, మండల ఉపాధ్యక్షు రాలు ముంతల మధురాణి, జెడ్పీటీసీ రామతుల శమ్మ, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, నాయకులు చిన్న సుబ్బారెడ్డి, ముడిమేల పుల్లారెడ్డి, కృష్ణమల్లారెడ్డి, పరమటూరు సహకార సంఘం చైర్మెన్ శివలింగం, సర్పంచ్ షబ్బీర్, మాజీ సర్పంచ్ మధురెడ్డి, ఎంపీడీవో వాసుదేవ గుప్తా పాల్గొన్నారు.

పింఛన్ పండుగ

- రూ.2,500 నుంచి రూ.2,750 కి పెరిగిన పింఛన్ కానుక
- సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



10బొల్లవరంలో లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేసిన ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు: ప్రతి నెల ఒకటో తేదీ వచ్చిందం టే చాలు పింఛన్‌దారుల ఇళ్లు వేకువజామునే తెరు చుకుంటాయి. కారణం.. పింఛన్ సొమ్ము అందజే సేందుకు వలంటీర్లు, అధికారులు వారి ఇంటికే వస్తుండటం.ఆ సొమ్ము తీసుకున్న అనంతరం అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మల ముఖాల్లో ఆనందం కనిపిస్తుంది. అయితే నూతన సంవత్సరం ప్రభుత్వం వారి సంతోషాన్ని మరింత పెంపొందిం చేలా పింఛన్ సొమ్మును రూ.2,500 నుంచి రూ.2,750కి పెంచింది. దీంతో లబ్ధిదారులు సం తోషం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు, మున్సిపాలిటీలో మొత్తం 35,064 మంది పింఛన్‌దారులు ఉన్నారు. ఈ నెల కొత్తగా 652 మందికి పింఛన్లు అందాయి. నందికొ ట్కూరు మండలం-88, మున్సిపాలిటి-95, కొత్త పల్లి మండలం-75, జూపాడుబంగ్లా మండలం -86, పగిడ్యాల మండలం-96, పాములపాడు మండలం-95, మిడుతూరు మండలం-117 చొప్పున్న కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. జనవరి నుంచి అదనంగా రూ, 1.63 కోట్లు చెల్లిం చనుంది.

ఆత్మకూరు : పట్టణంలోని 21వ వార్డులో సోమవారం నూతనంగా మంజూరైన పింఛన్లను కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ లబ్ధిదారులకు అంద జేశారు. రాముడు, సచివాలయ సిబ్బంది వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: మండలంలోని తర్తూరు, పి.లిం గాపుర ం గ్రామాల్లో కొత్తగా మంజరైన పింఛన్లను లబ్ధిదారులకు సోమవారం ఆయా గ్రామాల సర్పంచులు పీఎం నాగిరెడ్డి, నాగార్జునరెడ్డి పం పిణీ చేశారు. కార్యదర్శి సరళమ్మ, శివశంకర్, ఉపసర్పంచులు నాగన్న, శివకృష్ణారెడ్డి, సచి వాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాములపాడు: కేవలం అర్హతే ఆధారంగా ఇంటి వద్దకే పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. సోమవారం స్థానిక ఎం పీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ పింఛన్ కానుకలో భాగంగా కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి పింఛన్ సొమ్ము అందజేశారు. తహసీల్దార్ రత్నారాధిక, ఎంపీడీఓ సుమిత్రమ్మ, ఎంఈఓ బాలాజీనాయక్, ఏపీఎం అనురాధ వైస్‌ఎంపీపీ వెంకటేశ్వర్లు, కో ఆప్టెడ్ ముర్తుజాఅలీ, పీఎంసీ చైర్మన్ షేక్షావలి పాల్గొన్నారు.

మాట తప్పని జగనన్న



జగనన్న ఇచ్చిన మాట తప్పకుండా పింఛను మొత్తం పెంచడం సం తోషం. గతంలో ఎక్కడి కో వెళ్లి తెచ్చుకోవడా నికి అవస్థలు పడ్డాం. ఇప్పుడు ఇంటికే వచ్చి ఇస్తుండటం బాగుంది. ముఖ్యంగా రానుపోను ఖర్చులు తగ్గాయి.

– దరగమ్మ,వితంతువు, గువ్వలకుంట్ల గ్రామం

ఆర్థికంగా కొంత ఊరట



మాలాంటి పేదలకు అందజేసే పింఛన్ సొమ్ము పెంచడంతో మందులకు కొంత ఆర్థిక ఇబ్బందులు తప్పాయి. ఈ సొమ్ము మాకు ఆసరాగా ఉంటుంది. సీఎం జగన్‌ను ఆ దేవుడు సల్లగా చూడాలి.

– షేక్ నూర్జహాన్ ఎస్.ఎస్.ఆర్ నగర్, నందికొట్కూరు



మహానందిలో కుర్మావతారంలో దర్శనమిచ్చిన కోదండరాముడు



కోదండరాముడికి లక్ష పుష్పార్చన జరిపించిన దృశ్యం



కొలనుభారతి క్షేత్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న పురోహితులు



ఆత్మకూరులో ఉత్తరద్వార దర్శనానికి బారులుదీరిన భక్తులు

భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల్లోని ఆలయాల్లో ఉత్తర ద్వారం ఏర్పాటు చేశారు. స్వామి వార్లను దర్శించుకునేం దుకు భక్తులు భారీగా తరలిరావడం తో కోవెలలు కిటకిటలాడాయి. శ్రీశైలం , మహానంది, తర్తూరు క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. పలు ఆలయాల్లో స్వామి అమ్మవార్లకు విశేష పూజలు, కల్యాణం జరిపించారు.



ఆత్మకూరులో ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు




వెలుగోడులో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

- మహానందిలో కోదండరాముడికి లక్ష పుష్పార్చన
- హనుమద్వాహనంపై విహరించిన రాములవారు

మహానంది: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మహానంది క్షేత్రంలో పూజలు వైభవంగా నిర్వహిం చారు. సోమవారం శివకేశవులకు నిలయమైన మహానందిలో శ్రీ సీతారాముల వారికి ఉత్తరద్వార పూజ, లక్షపుష్పార్చన పూజలు ఘనంగా జరిగాయి. వేకువజాము నుంచి కోదండరామస్వామి వారిని కుర్మావతారంలో అలంకరించి కొలువుంచారు. వేద పండితులు రవిశంకర అవధాని, ఆలయ ప్రధానా ర్చకులు మావిళ్లపల్లి అర్జునశర్మ, ఉప ప్రధానార్చ కులు వనిపెంట జనార్దన్‌శర్మ, అర్చకులు శరభయ్య శర్మ, సురేంద్రశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు చేప ట్టారు. ఉత్తరద్వార పూజ, ధనుర్మాస పూజ, తిరప్పా వైసేవ వైభవంగా జరిగాయి. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, రామపుల్లమ్మ దంపతుల సహకా రంతో కోదండరాముడికి లక్ష పుష్పార్చన పూజలు, వైకుంఠ ఏకాదశి పూజలు జరిపించారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కొమ్మా పాల మహేశ్వరెడ్డి,ఈఓ కాపు చంద్రశేఖరరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గంగిశెట్టి మల్లికార్జున, బి.రామతులశమ్మ, మారెడ్డి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో ముక్కోటి ఏకాదశి రద్దీ



భక్తులతో కిటకిటలాడుతున్న క్యూలు

శ్రీశైలంటెంపుల్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా భ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల దర్శనానికి భక్తులు తరలివచ్చారు. వేకువజామునే పుణ్యస్నా నాలాచరించి క్యూలైన్ వద్దకు చేరుకున్నారు. ఆల యంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామిఅ మ్మవార్లకు రావణవాహన సేవ, ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు భక్తులను మల్లన్న దర్శనానికి అనుమతించారు. భక్తులరద్దీ దృష్ట్యా స్పర్శదర్శనం, ఆర్జితసేవలు, గర్భాలయ అభిషేకాలు, రద్దు చేశారు. భక్తులతో క్షేత్ర వీధులు కిటకిటలాడాయి.

మిడుతూరు: మండలంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిడుతూరు, తలముడిపిలో వెలసిన పూరాతన ఆలయంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి, దేవనూరు, పీరుసాహెబ్ పేట గ్రామాల్లో శ్రీ వేంకటేశ్వరస్వామి వార్లను భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దేవనూరులో శ్రీ లక్ష్మీ, వెంకటేశ్వర స్వామి కల్యాణం పురోహితులు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా సాగింది. పైపాలం శ్రీరామకృష్ణ ఆశ్రమంలో భజన నిర్వహిం చారు.

పగిడ్యాల: వైకుంఠ ఏకాదశి వేడుకలను పురస్కరిం చుకుని సోమవారం మండలంలోని గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయాల్లో కొలువుదీరిన దేవతా మూర్తు లను ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

కొత్తపల్లి: కొలనుభారతిదేవి క్షేత్రంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. చిన్నారులకు ఆలయ ప్రాంగణంలో బీజా క్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు.

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో వేకువజామున 4 గంటలకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం భక్తులు స్వామివారి దర్శిం చుకున్నారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంక రణ , సుదర్శన హోమం, మహా మంగళ హారతి,తో పాటూ లక్ష దీపారాధన కార్యక్రమన్ని నిర్వహిం చారు. అలాగే వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవ మూర్తులకు అభిషేకాలు, సుదర్శన హోమం, విష్ణు సహస్రనామ, తులసీ అర్చన, మహామంగళహారతి కార్యక్రమాలు చేపట్టారు.

వెలుగోడు: పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆల యంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. పురోహితులు యజ్ఞ నారాయణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లాలం సుధాకర్, లాలం జనార్దన్, లక్ష్మీనారాయణ, మధు సూదన్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జగదీష్ గుప్త పాల్గొన్నారు.



చందనం అలంకరణలో మరక తలింగేశ్వరస్వామి



స్వామిఅమ్మవార్లకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



తర్తూరులో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి,



జూపాడుబంగ్లాలో..

జూపాడుబంగ్లా: వైకుంఠ ఏకాదశిని పురస్కరిం చుకొని తర్తూరులో వెలసిన శ్రీలక్ష్మీరంగనాథ స్వామి, జూపాడుబంగ్లా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చున్నారు. తర్తూరు ఆలయ ఈఓ వెంకటరమణయ్య, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ పుల్లయ్యయాదవ్ తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శాస్త్రోక్తంగా సహస్రదీపార్చన సేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్లకు సోమవారం దేవస్థానం సహస్ర దీపార్చన సేవ నిర్వహించింది. ముందుగా ఆలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో ఉత్సవమూర్తులకు అర్చకులు వేదమంత్రోచ్చా రణలతో సహస్రదీపార్చన పూజలు జరిపిం చారు. సేవలో భాగంగా మండపంలో వెయ్యి దీపాలను వెలిగించి, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజాదికాలు చేపట్టారు. అనంతరం ఉత్సవ మూరుత్లను వెండిరథంపై ఆశీనులు గావించి ఆలయ ప్రదక్షిణ చేయించారు. ఈఓ ఎస్.లవ న్న,అధికారులు ,అర్చకులు పాల్గొన్నారు.

మరకతలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మహానంది: వైకుంఠ ఏకాదశి సందర్భంగా గాజు లపల్లె రైల్వేస్టేషన్ గ్రామంలో వెలిసిన శ్రీ గంగా, గౌరీ సమేత మరకతలింగేశ్వరస్వామి వారిని చందనంతో అభిషేకం, చందనంతో అలంకరిం చి విశేష పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చి స్వామి,అమ్మవార్లను ఉత్తరద్వారంలో దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు.

అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలంటెంపుల్: భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థా నం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ప్రకాశం జిల్లాకు చెందిన ఆశాజ్యోతి రూ.లక్ష విరాళంగా సోమవారం అందించారు. విరాళాన్ని విరాళాల కేం ద్రంలోని అధికారులకు అందజేయగా, వారు దాతకు స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూప్రసాదం, విరాళానికి సంబంధించిన బాండు అందజేశారు.

కోర్టులో 'నూతన' వేడుకలు

ఆత్మకూరు: స్థానిక కోర్టులో సోమవారం నూతన సం వత్సర వేడుకలు జరుపుకున్నారు. సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్‌జడ్జ్ రఘు నాథ్ కేక్ కట్ చేసి న్యాయవాదులకు తినిపించి సంబ రాలు చేసుకున్నారు. అంతకు ముందు పలువురు న్యాయవాదులు జడ్జీలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఉపాధ్యక్షుడు నూర్‌అహ్మద్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేం ద్రప్రసాద్, ప్రభుత్వ న్యాయవాది సుధాకర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, గోవిందరెడ్డి, నాగేష్, కేశ వరెడ్డి, రవికుమార్,బలరాం, మల్లికార్జున,రెహమాన్, మాణిక్యరావు,రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్ సమీపం లోని కృష్ణానది బ్యాక్‌వాటర్‌లో మంగళవారం చేప పిల్లలను వదిలేదుంకు నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ రానున్నారని మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి నాయక్ సోమవారం ఓ ప్రకట నలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభ మయ్యే కార్యక్రమానికి అధికారులు పాల్గొంటారని చెప్పారు.

కర్నూలుకు వెళ్లి పింఛన్ అందజేత



పాణ్యం మాబుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఉశేన్‌బాషా

పాములపాడు:మద్దూరు గ్రామానికి చెందిన పా ణ్యం మాబు పక్షవాతంతో కర్నూలులోని అమీ లియో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ ఉశేన్‌బా షా, వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు అబ్దుల్ జబ్బార్‌తో కలిసి సోమవారం అక్కడి వెళ్లి పింఛన్ సొమ్ము అం దజేశారు.

ట్యాబ్‌ల పంపిణీ

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థు లకు సర్పంచ్ వంగల లక్ష్మీదేవి, హెచ్‌ఎం వెంక టయ్య, పీఎంసీ చైర్మన్ ఈదన్న ట్యాబులు అందజే శారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాయపురంగా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

మిడుతూరు: గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగ స్వాములవుదామని సర్పంచ్‌లు మదార్‌సాహెబ్, జయలక్ష్మమ్మ కోరారు. సోమవారం మండలంలోని చౌట్కూరు, మిడుతూరు, కడుమూరు గ్రామాల్లోని గ్రామ సచివాలయాలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా, మౌలిక సదు పాయాల కల్పనకు కృషిచేసేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు వివరించారు. సర్పంచ్ జీవరత్నం, ఉపస ర్పంచ్ తువ్వా లోకేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యద ర్శులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉంటేనే బోట్లు తిప్పకోవాలి

కొత్తపల్లి: కృష్ణా నదిలో నిబంధనలకు విరుద్ధంగా మరబోట్లు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని, లైసెన్స్ ఉన్నవారు మాత్రమే బోట్లు తిప్పుకోవాలని ఆత్మకూరు సీఐ ఆర్‌జీ. సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. సోమవారం తెలం గాణ, ఆంధ్ర రాష్ట్రాల ఘాట్ల బోట్ల నిర్వాహకులను పిలిపించి మాట్లాడారు. సిద్దేశ్వరం-సోమశిల గ్రామాల మధ్యనున్న కృష్ణానదిలో ప్రయాణికు లను దాటించేందుకు బోట్లకు లైసెన్స్ ఉండాల్సిం దేనన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా నడుచుకో వాలని సూచించారు.

స్థాయి తెలుసుకొని మాట్లాడాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: టీడీపీ నాయకులు స్థాయి తెలుసుకొని మాట్లాడాలని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అం జాద్‌అలీ, ఎంపీపీ తిరుపాలమ్మ,కౌన్సిలర్ పార్వతి, గౌస్‌లాజం, పువ్వాడభాస్కర్, జయకృష్ణ సూచిం చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ టీడీపీ నాయకుడు గోవింద్‌రెడ్డి స్థాయి మరిచి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని విమర్శించడం తగద న్నారు. పట్టణంలోని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి కని పించలేదా అంటూ ప్రశ్నించారు. గ్రామాల్లో నూతనం గా నిర్మించిన సచివాలయాలు, ఆర్బీకెలు,హెల్త్ సబ్ సెంటర్లు, సీసీ రోడ్లు ఏర్పాట్లు, అభివృద్ధి కాదా అని నిలదీశారు. ముస్లీం , మైనార్టీల శ్మశాన వాటికలతో పాటు వెలుగోడులో రూ.3 కోట్లతో రోఖియాబీ దర్గా, గ్యామియా మసీద్, ఈద్గా, షాదిఖానాల అభివృద్ధి చేస్తుండటాన్ని చూడలేకపోవడం మీ తప్పు కాదా అన్నారు. కౌన్సిలర్లు విజయ్‌కుమార్, సుల్తాన్, యునస్, ప్రకాష్, రంగస్వామి, రెహమాన్, సయ్య ద్‌మీర్, బాలస్వామి, రఫిక్, పాన్‌బాషా పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి చేయాలి

జూపాడుబంగ్లా: పొదుపు మహిళల అభ్యున్నతికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి వాటిని అమలుకు వీఓఏలు దోహదపడాలని వైకేపీ ఏపీఎం అంబమ్మ తెలిపారు. సోమవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో వీఓఏలతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సువర్ణమ్మ, ఎం పీడీఓ మంజులవాణి, సూపరింటెండెంట్ జ్యోతి, ఏపీఎం గౌరీబాయి, వెలుగు సీసీలు పాల్గొన్నారు.